తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

12 డిసెంబర్ 2025

పేజీలు : 8



Follow :

# రాజన్న సిరిసిల్ల జిల్లా




- కాంగ్రెస్ ఆధిక్యం కనిపిస్తున్న నేపథ్యం
- వేములవాడ డివిజన్‌లో బీఆర్ఎస్ బలం
- రుద్రంగిలో ఏకగ్రీవాలు ఎక్కువ చందుర్తి,కోనరావు పేటలో మిశ్రమ ఫలితాలు

**వేములవాడ, డిసెంబర్ 11 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వేములవాడ డివిజన్ పరిధి మండలాల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువగా విజయం సాధించగా, బీఆర్ఎస్, బీజేపీలు కొన్ని చోట్ల ఆధిక్యం చూపాయి.

వేములవాడ అర్బన్ మండలంలోని 11 గ్రామాల్లో అనుపురం గ్రామ సర్పంచ్‌గా షేర్ల రాజేశ్వరి మల్లేశం (కాంగ్రెస్), ఆరెపల్లి గ్రామ సర్పంచ్‌గా ఇటిక్యాల రాజు (కాంగ్రెస్), చంద్రగిరి సర్పంచ్‌గా మహేష్ (బీఆర్ఎస్), గుర్రంవానిపల్లి సర్పంచ్‌గా గాలి స్వాతి (కాంగ్రెస్), కొడుముంజ సర్పంచ్‌గా కదిరే రాజు కుమార్ (కాంగ్రెస్), మారుపాక సర్పంచ్‌గా దొబ్బల మల్లేశం (కాంగ్రెస్), రుద్రవరం సర్పంచ్‌గా ఊరడి రాజిరెడ్డి (బీఆర్ఎస్), సంకెపల్లి సర్పంచ్‌గా పర్శరాము (బీఆర్ఎస్), శభాష్పల్లి సర్పంచ్‌గా ఎ.టి యాదవ్ (కాంగ్రెస్), చింతల్టానా సర్పంచ్‌గా షేర్ల మురళి (బీఆర్ఎస్), చీర్లవంచ సర్పంచ్‌గా కిరణ్మయి గెలుపొందారు.

కోనరావుపేట మండలంలో రాజన్న గొల్లపల్లి కొలనూరు సర్పంచ్‌గా బొజ్జం మల్లేశం, వెంకట్రరావుపేట సర్పంచ్‌గా మంతెన గీతాంజలి సంతోష్, కొండపూర్ సర్పంచ్‌గా వంకాయల గౌతమి ప్రశాంత్, ఎగ్లాస్పూర్ సర్పంచ్‌గా పసుల పోచయ్య, గోవిందరావుపేట తండా సర్పంచ్‌గా భూక్య తిరుపతి, భూక్య రెడ్డి తండా సర్పంచ్‌గా భానోత్ నరేష్ నాయక్, వట్టిమల్ల సర్పంచ్‌గా గుండా వెంకటేష్ గౌడ్, మంగళ్లపల్లి సర్పంచ్‌గా ఆవురం మానస, గొల్లపల్లి (వట్టిమల్ల) సర్పంచ్‌గా మాడుగుల ఆమని శ్రీకాంత్, అజ్మీర తండా సర్పంచ్‌గా జయరాం, మామిడిపల్లి సర్పంచ్‌గా పన్నాల లక్ష్మారెడ్డి, సుద్దాల సర్పంచ్‌గా కుంటెల్లి నాగరాజు, నాగారం సర్పంచ్‌గా అప్పాల నాగభూషణం, కనగర్తి సర్పంచ్‌గా మల్యాల స్వామి దాస్, శివంగలపల్లె సర్పంచ్‌గా అంబటి చైతన్య శేఖర్, మర్ధనపేట సర్పంచ్‌గా గజపాక దీపిక వెంకటేష్, బావుసాయిపేట సర్పంచ్‌గా షేక్ యాశ్విన్ పాషా, మరిమడ్ల సర్పంచ్‌గా కోల స్వాతి, ధర్మారం సర్పంచ్‌గా మిర్యాల కార్ బాలాజీ, నిజామాబాద్ సర్పంచ్‌గా సింగం శ్రీహరి, పల్లిమక్త సర్పంచ్‌గా జిన్నా అనూష, నిమ్మపెల్లి సర్పంచ్‌గా కమ్మరి స్వప్న నాగరాజు, కొలనూరు సర్పంచ్‌గా జలగం అరవింద్ రావు, మల్కపేట సర్పంచ్‌గా బోయిని దేవరాజు గెలిచారు.

వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో జయవరం సర్పంచ్‌గా ఎంగ్ద్రాల ప్రసాద్ (కాంగ్రెస్), వెంకటంపల్లి సర్పంచ్ గా ఆవునూరి లక్ష్మి (కాంగ్రెస్), బొల్లారం సర్పంచ్‌గా సండే సరి సౌజన్య (బీజేపీ), నాగయ్యపల్లి సర్పంచ్‌గా చింతపంటి మల్లేశం (కాంగ్రెస్), లింగంపల్లి సర్పంచ్‌గా సామ తిరుపతిరెడ్డి (కాంగ్రెస్), ఎదురుగట్ల సర్పంచ్‌గా కడారి సంధ్య తిరుపతి (బీజేపీ), మల్లారం సర్పంచ్‌గా

మిగతా 5లో

## గ్రామ సమస్యలపై పోరాడే అభ్యర్థిని

# సర్పంచ్ గా ఎన్నుకుందాం..

**సర్పంచ్ అభ్యర్థి మోర లక్ష్మీరాజంకు మద్దతు ప్రకటించిన సిపిఐ నాయకులు**



**తంగళ్ళపల్లి డిసెంబర్ 11 (జనంసాక్షి):** తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మోర లక్ష్మీరాజంకు సిపిఐ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు గుంటి వేణు, పంతం రవి, సోమ నాగరాజు మాట్లాడుతూ తంగళ్ళపల్లి సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ వామపక్షాలు మద్దతు చేస్తున్నటువంటి ఉద్యమ సహచరుడు మోర లక్ష్మీరాజం గుర్తు టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీ లోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే మోర లక్ష్మీ రాజంనే గెలిపించాలన్నారు. గత 15 సంవత్సరాలుగా పంచాయతీ ఎన్నికల్లో పదవులు పొందిన వారు గ్రామాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. అలాంటివారికి మళ్ళీ తిరిగి పట్టం కడితే మళ్లీ ఐదు సంవత్సరాలు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ప్రజా సమస్యలపై ఏళ్ల తరబడిగా పోరాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా పాటుపడుతున్న వ్యక్తి మూర లక్ష్మీరాజమని అతని గుర్తు టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గ్రామ ప్రజలు భారీ మెజారితో గెలిపించాలని పేర్కొన్నారు. శుక్రవారం రోజున నిర్వహించే మహా ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్**




**సైదాపూర్, డిసెంబర్ 11 (జనంసాక్షి) :** గురువారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు సైదాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గోడిశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ సైదాపూర్, జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకునూరు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకునూరు నందు పదవ తరగతి చదువుతున్న 135 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ స్పెషల్ ఆఫీసర్ కె.రజిత, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డి, సరిత, రవీందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రజిత, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మధురమ్మ ట్రస్ట్ వారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడాన్ని అభినందించారు. ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ... 2011 సంవత్సరం నుండి ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్నానని, ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలోని చదివే విద్యార్థులకు పదివేల పరీక్ష పాడ్లు పంపిణీ చేస్తున్ననని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రశాంతంగా తొలిదశ గ్రామ పంచాయతీ

# ఎన్నికల ఓట్ల లెక్కింపు

**సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 11(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలో తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శాంతి యుత వాతావరణంలో కొనసా గుతోంది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మొదటి దశ ఎన్నికలు జరుగుతున్న ఐదు (05) మండలాల్లోని పలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను గురువారం ప్రత్యక్షం గాసందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**భద్రతా చర్యలు పర్యవేక్షణ**

సీపీ గౌష్ ఆలం ఎన్నికల నిర్వహణకు కేటాయించిన పోలీసు సిబ్బందిని, ఓట్ల కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, సరిపడా బలగాలను కేటాయించామని సీపీ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**నిబంధనల అమలు**

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 05 మండలాల పరిధిలో 163 సెక్షన్ (భారతీయ నాగరిక సురక్ష సంహిత) అమలులో ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం, ఐదు (05) కంటే ఎక్కువ గుమిగూడుట నిషేధం అని తెలిపారు.?అంతేకాకుండా, గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుట పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించారు.తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని సీపీ గౌష్ ఆలం తెలిపారు.

# ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికలు

## వేములవాడ మొదటి విడత పోలింగ్ 79.57%

### మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442



వేములవాడ,డిసెంబర్ - 11(జనంసాక్షి):గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 79.57 శాతం నమోదు అయింది. చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,11,148 ఓట్లు ఉండగా, 88,442 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా పోలింగ్ శాతం.వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.47 శాతం నమోదు అయింది. కోనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం నమోదు అయింది.చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.68శాతం నమోదు అయింది. వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492మంది ఉండగా, 14,687 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం నమోదు అయింది.రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 71.98 శాతం నమోదు అయింది.

# రేకొండలో రిమోట్ గుర్తు జోరు ప్రచారం

## బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలంటూ గడపగడపకు ప్రచారం



**చిగురుమామిడి డిసెంబర్ 11(జనంసాక్షి):**మండలంలోని రేకొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పంకెర్ల రాజు టివి రిమోట్ గుర్తు ప్రచారం జోరుగా సాగుతుంది.బీసీ బిడ్డ,యువకుడు గ్రామ సమస్యలపై పట్టున్న నాయకుడు పంకెర్ల రాజు రిమోట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు. వారి ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది, ఎక్కడికి వెళ్లిన జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఒక్కసారి బీసీ బిడ్డకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, రేకొండ గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారమే ధ్యేయంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగినట్టు రాజు తెలిపారు. భారీ వర్షాలు కురిస్తే రేకొండ గ్రామం జలదిగ్బంధంలో నిలుస్తుందని, ప్రజలు,రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెకొండ గ్రామ సమస్యలపై ప్రత్యేక ప్రణాళికతో వస్తున్నానని రాజు చెప్పారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు అవకాశం ఇచ్చి టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను రాజు కోరారు.రేకొండ ప్రజలకు పలు హామీలు ఇస్తూ వాటి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,నల్లాల రాజేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్తంభంపల్లిని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

## స్తంభంపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చంద్రగిరి గంగయ్య ఇంటింటా ప్రచారం

**బోయినిపల్లి(జనంసాక్షి):**పంచాయితీ ఎన్నికల ప్రచారాలు గ్రామీణ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. బోనిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చంద్రగిరి గంగయ్య గురువారం తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయన తన మద్దతుదారులతో కలిసి ఇంటింటా విస్తృతంగా తిరుగుతూ ఓటర్లను పలకరించారు. గ్రామ అభివృద్ధి వేగవంతం కావాలంటే, తన 'ఫుట్‌బాల్' గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ స్తంభంపెల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. విద్య, వైద్యం పై మొదటి ప్రాధాన్యత ఇస్తానని, గ్రామంలోని సిసి రోడ్లు, త్రాగునీరు, మౌలిక వసతులపై పూర్తి అవగాహన ఉందని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు, గంగయ్య గతంలో గ్రామానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని, గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, మహిళలు, రైతులు, ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చి "ఫుట్ బాల్ "గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

# అన్ని వర్గాల ప్రజల అండతో పిట్టల రజిత జోరు ప్రచారం

## లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి



**చిగురుమామిడి డిసెంబర్ 11( జనంసాక్షి):**అన్ని వర్గాల ప్రజల అండదండలతో రేకొండ గ్రామంలో పిట్టల రజిత లేడీ పర్స్ గుర్తుతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.రేకొండ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మరొకసారి తనకు అవకాశం ఇవ్వాలని,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పిట్టల రజిత ప్రజలకు హామీ ఇస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పూర్తి న్యాయం జరుగుతుందని,అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరు చేయిస్తామని చెప్పారు. లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లేకుండా గ్రామ ప్రజలను పిట్టల రజిత అభ్యర్థించారు.రేకొండ గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ఏ వార్డుకు వెళ్లిన, ఏ గడపకు వెళ్లిన ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాదెపాక సునీల్, జిల్లా నాయకులు బోయిన నరేష్, దొడ్ల రమణారెడ్డి,కానవేణి శ్రీనివాస్,వేణు,రొంటాల లావణ్య,కానవేణి మమత శ్రీనివాస్, గాదెపాక రవీందర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## కత్తెర గుర్తుకు ఓటు వేసి తలారి శ్రీదేవిని గెలిపించాలని గ్రామంలో ప్రచారం

## చిన్న మూల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి అన్ని వర్గాల మద్దతు



**చిగురుమామిడి డిసెంబర్ 11(జనంసాక్షి):**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు అండదండలతో చిన్న మూల్కనూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,ఒక్కసారి అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తలారి శ్రీదేవి గడపగడపకు జోరుగా ప్రచార నిర్వహించారు.గ్రామంలోని అన్ని వర్గాల మద్దతుతోసర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వచ్చానని,గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేపతకాలు ప్రతి గడపకు చేరాలన్నదే తన లక్ష్యమని శ్రీదేవి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే తన దెయ్యమన్నారు.గ్రామంలో ఎక్కడికి వెళ్లినా ఏ వాడికి వెళ్లినా ఏ గడపకు వెళ్లిన తలారి శ్రీదేవికి జనం నీరాజనం పలుకుతున్నారని చెప్పారు.కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్, సీనియర్ నాయకులు గజ్జల రాములు, మాజీ ఉపసర్పంచ్ సాంబార్ బాబు,ముసుకుల ప్రభాకర్ రెడ్డి,పైడిపల్లి సతీష్ గౌడ్,తలారి తిరుపతి,శ్రీను,పూదరి బుచ్చన్న,కయ్యం సురేష్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎంహెచ్ఓ ను సన్మానించిన ఈరవత్రి రాజశేఖర్

**ఆర్మూర్, డిసెంబర్ 11 ( జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలో ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల డిప్యూటీ డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవీందర్ ను ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు.డివిజన్ పరిధిలో నాణ్యమైన వైద్యంపై ప్రజలకు, రోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రవీందర్ క్రమశిక్షణతో,పట్టుదలతో వైద్యరంగంలో ఉత్తమ సేవలందిస్తూ ఈ స్థాయికి వచ్చారని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగడంలో డాక్టర్ రవీందర్ కీలకపాత్ర పోషించార న్నారు.వారి సేవలను ప్రభుత్వం గుర్తించి డిప్యూటీ డిఎంహెచ్వోగా పదోన్నతి కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. మీలాంటి వైద్యుల సేవలు ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంగమోహన్ చక్రు,ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు



**బోధన్, ఎడపల్లి, డిసెంబర్ 11 ( జనంసాక్షి ) :** బోధ నియోజకవర్గంలో సర్పంచు వార్డు మెంబర్లకు నిర్వహించిన పోలింగ్ గురువారం ప్రశాం తంగా ముగిసింది. ఈ మేరకు బోధన్ నియోజకవర్గంలో అత్యధి కం గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులు విజయం సాధించారు. పోలీసులు సకాలంలో స్పందిం చడంతో గొడవ సద్దుమణిగింది. ఈ మేరకు నిజామాబాద్ సిపి సాయి చైతన్య ప్రత్యేక దృష్టిసారించి భారీ బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ లాల్ పోలింగ్ సరళిని పరిశీలించారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా సీపీ సాయి చైతన్య

**ఎడపల్లి, డిసెంబర్ 11 ( జనంసాక్షి ) :**బోధన్ డివిజన్ పరిధిలో మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ సరళిని గురువారం జిల్లా సీపీ సాయి చైతన్య పరిశీలించారు. మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఎడపల్లి మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను, నవీపేట మండలం, రెంజల్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ ంబాబు, ఎడపల్లిఎస్సై రమ, భీంగల్ ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

# ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి సిబ్బందికి ఆన్‌డ్యూటీగా ప్రకటించాలి



## బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 11 (జనంసాక్షి) :** గ్రామం పంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి సిబ్బందికి ఆన్ డ్యూటీగా ప్రకటించాలని యాదగిరి సత్తయ్య అధ్యక్షులు డిమాండ్ చేశారు. గురువారం ఏరియా జీఎం బండి వెంకటయ్య కలిసి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ప్రస్తుతం జరగబోనున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా సింగరేణి 11 ఏరియాల నుండి ఎన్నికల సందర్భంగా పని చేస్తున్న సింగరేణి సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ చేయవలసిందిగా ఆయా ఏరియాలలో ఆదేశాలు జారీ చేసిందన్నారు. గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ డ్యూటీలలో పాల్గొని విధులు నిర్వహిస్తున్నటు వంటి సిబ్బందికిక గత ఎలక్షన్లలో అనగా ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్లలో విధులు నిర్వహించినటువంటి సిబ్బంది ఎన్నో రకాల ఆర్థిక నష్టాలు చవిచూడడం జరిగిందని తెలిపారు. సంవత్సరం మస్టర్స్‌లలో ఎలక్షన్ డ్యూటీలో నిర్వహించినటువంటి రోజులు కలవలేదన్నారు. క్వాటర్లి బోనస్‌లో కూడా నష్టం జరిగింది. లాభాల వాటా పంపిణీ కూడా నష్టం జరిగిందని తెలిపారు. మస్టర్ల ఆధారంగా ఇచ్చే లీవ్‌లనందు నష్టం జరిగిందని, ప్లేడే నందు కూడా నష్టం జరిగిందన్నారు. పై విషయంలను పరిగణంలోకి తీసుకొని ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎలక్షన్ల నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆన్ డ్యూటీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఏరియా కార్యదర్శి గట్టు శ్రీనివాస్, అబ్బోజి శివాజీ, మీనుగు సంతోష్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయి గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దుతా ఒక్క అవకాశం ఇవ్వండి



**సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) :** తోగరాయి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని, గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వీధి దీపాలు, నిరంతర మంచినీటి సౌకర్యం,గ్రామానికి అవసరమైన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఊట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా తొగర్రాయి జండాపల్లి, మల్రిపల్లి లో ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించడమే కాకుండా, యువత మహిళల కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తామన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, నిబద్ధతతో ముందుకు వెళుతూ, అభివృద్ధిలో వెనుకంజ వేసేది లేదన్నారు. గ్రామ సుందరీకరణలో భాగంగా అన్ని వర్గాల ఆలోచన విధానంతో సేవాభావమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రచారంలో భారీ ఎత్తున అన్ని వర్గాల మహిళలు పాల్గొన్నారు. నిర్వహించిన ప్రచారానికి వారు స్పందన లభించింది.ఈ సందర్భంగా పలు సమస్యలపై సర్పంచ్ అభ్యర్థిని కోరగా గెలిచిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు.

## ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని లింగంపల్లి కొమురయ్య ప్రచారం

**సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) :** బొంతకుంటపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బొంతకుంటపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లింగంపల్లి కొమురయ్య ఇంటింటికి తిరిగి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా లింగంపల్లి కొమురయ్య మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే చిత్త శుద్ధితో గ్రామంలోని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. బొంతకుంట పల్లి గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దుతానని, గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యంతో పాటు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. సు శిక్షితుడైన నాయకునిగా కార్యకర్తగా మచ్చలేని నాయకునిగా పేరున్న తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే బొంతకుంటపల్లి ప్రజలకు రుణపడి ఉంటానని లింగంపల్లి కొమురయ్య తెలిపారు.





## గట్టేపల్లి గ్రామ సర్పంచిగా ఆశీర్వదించండి సర్పంచ్ అభ్యర్థి కోడి కనకయ్య

**సుల్తానాబాద్,డిసెంబర్ 11(జనంసాక్షి) :** గట్టపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని గట్టపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోడి కనకయ్య ప్రచారం నిర్వహించారు.గతంలో తాను ప్రజాప్రతినిధిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని తెలిపారు.గట్టపల్లి గ్రామ అన్నివర్గాల ప్రజల మద్దతుతో ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గట్టేపల్లి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. గట్టపల్లి గ్రామానికి మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని, సిసి రోడ్లు సైడ్డ్రైనేజీలు, నిర్మాణం చేస్తూ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**పిట్లం డిసెంబర్ 11(జనం సాక్షి)**గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గురువారం పిట్లం మండల కేంద్రంతో పాటు హస్నాపూర్,తిమ్మనగర్, కొడప్గల్ తండా,మార్దండ గ్రామాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు .గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే ప్రతిపక్షాలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు అభివృద్ధికి దూరమవుతాయని, గ్రామాల అభివృద్ధి కోసం కలిసి పని చేయడానికి వారు నా దగ్గరకు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. అలా ఉంటే మీ గ్రామాలు అభివృద్ధి చెందవని,అభివృద్ధి కావాలంటే అధికార పార్టీనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రభుత్వ పథకాలు సకాలంలో చేరతాయి, గ్రామాలు పురోగమిస్తాయి" అని స్పష్టం చేశారు.అధికార పార్టీనే ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేస్తుందన్న నమ్మకంతో అందరూ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం, కొత్త అభివృద్ధి కార్యక్రమాల కోసం అధికార పార్టీకి మీ విలువైన ఓటు అవసరమని కోరారు.గ్రామాల భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని, సమర్థత కలిగిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వెదురుఘట్టలో ఓట్లు వేసేందుకు క్యూలైన్లో నిలుచున్న ఓటర్లు వృద్ధురాలని ఓటు వేసేందుకు తీసుకు వస్తున్న సిబ్బంది



**చొప్పదండి ,డిసెంబర్ 11 (జనం సాక్షి ):** చొప్పదండి మండలంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 16 గ్రామ పంచాయతీలకు కాను దేశాయిపేట గ్రామం పంచాయతీ పాలకవర్గం ఎన్నికగాక 15 గ్రామ పంచాయతీలకు నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ఒంటిగంట వరకు ముగిసింది.ఓటింగ్ సమయం ముగిసేటప్పటికి 83.66 శాతం పోలింగ్ నమోదు అయింది.మొత్తం ఓట్లు 27677 ఓట్లు కాగా 23154 ఓట్లు పోలయ్యాయి. అత్యధి కంగా కోనేరుపల్లెలో 89.05 శాతం ఓట్లు పోలవగా అత్యల్పంగా మంగళపల్లెలో 80.20 శాతం ఓటింగ్ నమోదు అయింది. మండలం స్థానిక సంస్థల ఎన్నికల ప్రశాంతంగా జరిగినందుకు సహకరించిన ప్రజలకు ఎస్ఐ నరేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలలో అత్యుత్సాహంగా పోలీసుల పనితీరు

### కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు

**చొప్పదండి, డిసెంబరు11 (జనం సాక్షి):** మండలంలో గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు అత్యుత్సాహ ప్రదర్శన కనబరచారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సహకరించకుండా బెదిరింపులు చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్దకు విలేకరులు పోలింగ్ సరళి సమాచారం తెలుసుకుందామని వెళితే కేంద్రాల వద్దకు విలేకరులు అసలే రావద్దని బెదిరించి పంపించారు. కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్దకు విలేకరు వెళ్లి ఎన్నికల సరళి ఫోటోలు తీసుకుందామని కేంద్రం ముందుకు వెళ్లగా అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది బెదిరించి వాగ్దానికి దిగారు. విలేకరి తనకున్న ఐడి కార్డు చూపించిన విలేకరులు ఇక్కడికి వచ్చే అవసరం లేదని ఫోటోలు తీయవద్దని బెదిరించారు. అక్కడున్న ఓటర్లు వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు లేవని సమాచారంతో వెళ్లిన రిపోర్టర్ పై పోలీసులు దౌర్జన్యం చేస్తూ ఫోను లాక్కున్నారు. అక్కడున్న గ్రామస్తులు చెప్పిన వినకుండా ఏమి చేస్తారో చేసుకోండి అని బెదిరించారు. మండల రిపోర్టర్లు అందరు పోలింగ్ కేంద్రం వద్ద కు వెళ్లి స్థానిక ఎస్ఐ నరేష్ రెడ్డి సమాచారం అందించాగ పోలింగ్ కేంద్రకు వచ్చి అక్కడున్న పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి విలేకరి ఫోన్ ఇప్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రజలు, ఓటర్లను పోలీసు సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారని చర్చించుకుంటున్నారు. విలేఖరి ఫోన్ లాక్కున్న పోలీస్ పై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల విలేకరులు డిమాండ్ చేశారు.

## మల్లుగారి నర్సాగౌడ్‌కు సేవారత్న పురస్కారం

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం అందజేత




**గంభీరావుపేట డిసెంబర్ 11 (జనం సాక్షి)**బీహైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన 9వ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఏర్పాటు దినోత్సవం మరియు వృద్ధుల హక్కుల రక్షణ దినోత్సవం సందర్భంలో, మా వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు మల్లుగారి నర్సాగౌడ్ కీ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ 'సేవారత్న పురస్కారం'ను అందజేశారు.వృద్ధుల సంక్షేమం, మానవతా సేవలకు అంకితంగా పనిచేస్తున్న మల్లుగారి నర్సాగౌడ్ గారి సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం చేయబడింది.ఈ కార్యక్రమలోజస్టిస్ బి. చంద్ర కుమార్‌పదవీ విరమణ పొందిన హైకోర్టు న్యాయమూర్తిఅనిత రామచంద్రన్, ఐఏఎస్, ప్రభుత్వ కార్యదర్శి,మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వంపి. సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేబి. శైలజ, డైరెక్టర్‌వికలాంగులు, వయోవృద్ధుల ంమరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగంప్రొఫెసర్ మసన చన్నప్పపాల్గొన్నారుజి

## ఫుట్బాల్ గుర్తుకు ఓటెయ్యండి. గ్రామ అభివృద్ధి కొరకు భాగస్వామ్యకండి.. మల్లు గారి పద్మ.

**గంభీరావుపేట డిసెంబర్ 11( జనం సాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి అంటూ బుధవారం రోజు ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల కోసం పోరాటమే నా శ్వాస అభివృద్ధి నా ధ్యేయం అంటూ ప్రచారం నిర్వహించారు, పద్మ మాట్లాడుతూ బిగంభీరావుపేట పట్టణ అభివృద్ధి నా ధ్యేయంగా నా శ్వాసగా పట్టణ ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి నిలబడతానని అభివృద్ధి కొరకు ప్రజలంతా భాగస్వామ్యం కావాలని ప్రజలు నాపై పెట్టే విశ్వాసమే నా బలం అని కోరారు ప్రజలు నన్ను ఆదరించి ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## భారీ వృక్షాలు..సోలార్..విద్యుత్ పోల్స్ తొలగించాలి

### సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని తొమ్మిదో డివిజన్ జనగామలో ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న భారీ వృక్షాలను, సోలార్ పోల్స్..విద్యుత్ పోల్స్‌ను తొలగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ కార్పొరేషన్ అధికారులను కోరారు.గత కొన్ని సంవత్సరాలుగా జనగామ ప్రజలు ఇట్టి రోడ్డు అధ్వాన్నంగా ఉందని కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన మేరకు కార్పొరేషన్ అధికారులు గత పది రోజుల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు.పాత రోడ్డు 20 ఫీట్లు ఉండగా దాన్ని 30 ఫీట్లుగా పెంచి రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టారని ఆయన అన్నారు.రోడ్డుకు ఇరువైపులా ఐదు ఫీట్ల వెడల్పుతో కంకర చూర నింపుతున్నారని,ఇందులో సోలార్ పవర్ లైటింగ్ పోల్స్, విద్యుత్ పోల్స్ తొలగించకుండా, భారీ వృక్షాలను తొలగించకుండా కంకరను నింపుతున్నారని దీనివల్ల రోడ్డు నిర్మాణం లోప భూయిష్టంగా ఉందని ఆయన తెలిపారు.కనుక కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న సోలార్ పవర్ లైటింగ్ పోల్స్, విద్యుత్ పోల్స్,భారీ వృక్షాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## జీడీకే.11వ ఇంక్లయిన్‌లో ఘనంగా 56వ రక్షణ పక్షోత్సవాలు

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే.11వ ఇంక్లయిన్‌లో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు గురువారం నిర్వహించారు.ఈ రక్షణ పక్షోత్సవాలకు ముఖ్యఅతిథులుగా జియం (సేఫ్టీ) కార్పొరేట్ సాయిబాబు, జియం ఎన్విరాన్మెంట్ (కార్పొరేట్) తనిఖీ కన్వీనర్ సైదులు,సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్,ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య హాజరయ్యారు. రక్షణ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు .రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముఖ్యఅతిథులు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం మర్చిపోకుండా గుర్తుచేయటానికి సమీక్షాలాంటిదని, ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకుసాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.చేసే పనిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని, రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థఅభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు.సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.రక్షణ మెరుగుపరచటానికి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో గనిలో రక్షణ మెరుగుపరచుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు జీడీకే.11వ ఇంక్లయిన్ అండర్‌గ్రౌండ్ 1వ సీంకు వెళ్ళి అచ్చటి పనితీరు రూఫ్,సైడ్ అక్కడ రక్షణకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపడుతున్నారు. తదితర పనిప్రదేశాలను పరిశీలించారు.రక్షణపై ఎంత అవగాహన ఉందో తెలుసుకోవటానికి కార్మికులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జియం (సేఫ్టీ) ఆర్జీ రీజియన్ మధుసుదన్, యస్ఓటు జియం చంద్రశేఖర్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, కమిటి సభ్యులు పి.శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్,బి.దేశాయ్, మహేందర్, షైక్ కమ్ముద్దిన్,సునీల్‌కుమార్, ఆదినారాయణ, వెంకటస్వామీ, గని మేనేజర్ మల్లేశం,గ్రూఫ్ ఇంజనీర్ రాందాస్, పిట్ సెక్రటరి నాయిని శంకర్,యునియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## అపోహలు వీడండి..నేత్రదానం చేయండి




**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లా గోదా వరిఖనిలోని కళ్యాణ్‌నగర్‌కు చెందిన గుల్బం సత్యనా రాయణ(67)అనే వృద్ధుడు గత నెల 30న మృతి చెందగా, విషాదంలో కూడా కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు.ఈ సంబర్భాన్ని పురస్కరించుకొని,గురువారం నేత్రదాత సంస్మరణ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడి శ్రీధర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు నేత్రదాన అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేత్రదానంపై అపోహలు, అనుమానాలు విడనాడి మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంతో విలువైన మనర్నించిన వ్యక్తి నేత్రాలను నిప్పుకో, మట్టికో అర్పించడంకంటే.. ఆ నేత్రాలను దానం చేస్తే, చీకట్లో మగ్గుతున్న ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నేత్రదాత కుమారులు సతీష్, రమేష్, సురేష్, నరేష్ తోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పలు ప్రముఖ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్లు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో పర్యటించిన మనాలి-ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ 33వ డివిజన్‌లో గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలను, సింగరేణి ఉద్యోగులను,స్థానిక మహిళలను కలుసుకుని,స్థానిక సమస్యలను,వారి అభ్యర్థనలు తెలుసుకున్నారు.ప్రజలు వివరించిన ప్రతి సమస్యను శ్రద్ధగావిని,వాటిని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మనాలిఠాకూర్ హామీ ఇచ్చారు.ప్రజల అభ్యున్నతి,డివిజన్ అభివృద్ధి కోసంఎమ్మెల్యేపర్యవేక్షణలో సేవలు నిరంతరం కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గంలో భారీగా ఏకగ్రీవ సర్పంచులు



**పిట్లం డిసెంబర్ 11(జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర పంచాయతి ఎన్నిక లలో భాగంగా కామా రెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో జరుగుతున్న పంచాయతి ఎన్నికలలో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్ సారథ్యంలో అధికార పార్టీ కాంగ్రెస్ బలపరచిన 25 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా సర్పంచ్‌లు గా ఎన్నికయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పటుత్వ నాయకత్వం వలన ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే తెలిపారు.జుక్కల్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో ఏకగ్రీవాలు సాధించినందుకు ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇదే స్ఫూర్తితో పల్లెలను ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఏకగ్రీవమైన పంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించిన పది లక్షలతో పాటు ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. అదే విధంగా, బరిలో ఉన్న అధికార పార్టీ బలపరచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.పిట్లం మండల పరిధిలోని గౌరారం తండా ఏకగ్రీవంగా అయినందున ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మరియు బాబు సింగ్ గౌరారం తండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సుర్బిర్యాల్ అభివృద్ధి నా ధ్యేయం

### గ్రామ సర్పంచ్ ఎర్రం శ్రీనివాస్



**ఆర్మూర్,డిసెంబర్ 11 (జనంసాక్షి):** ఆర్మూర్ మండలంలోని సుర్బిర్యాల్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఎర్రం శ్రీనివాస్ అన్నారు.ఎస్టి రిజర్వేషన్ తో పాటు ప్రజల్లో ఆదరణ, సేవా కార్యక్రమాలే ఈ స్థాయిలో నిలబెట్టాయని చెప్పారు.ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి రావలసిన పథకాలు,లబ్ధి చేకూరేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. 16 సంవత్సరాలుగా తనకు తోచిన విధంగా ప్రజలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల భవన పునర్నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు పలు ఇతరత్రా సమస్యలు, ప్రజలకు వచ్చిన సమస్యలను పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని ఈ సందర్భంగా వివరించారు.

## పల్లెలకు ఆర్టీసీ బస్సులను నడపాలి విద్యార్థుల వినతి



**బిచ్కుంద జుక్కల్ డిసెంబ ర్ (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గంలోని మద్నూర్ జుక్కల్ బిచ్కుంద లలో ఇప్పటికీ ఆర్టీసీ బస్సులు రావడం లేదని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు పదుల సంఖ్యలో ప్రయాణికులు వాపోతున్నారు. జుక్కల్ మండలం సావర్గావ్కు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాన్సువాడ ఆర్టీసీ డీఎం రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఇటీవల సావర్గావ్ గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థులు ఖండేబల్లూరు ప్రభుత్వ పాఠశాలకు ఆటోలో వెళ్తూ ప్రమాదానికి గురయ్యారన్నారు. ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందాడని వారు పేర్కొన్నారు. లాడేగాం గ్రామంలో వందకు పై సంఖ్యలో విద్యార్థులు ఉన్నారని, అలాగే సావర్గావ్, విఠల్వాడి, బాబుల్గావ్ మరికొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవ డంతో విద్యార్థులకు ఆటోలు తప్ప వేరే మార్గం లేదన్నారు. విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, అత్యవసరంగా ఆయా ప్రాంతాలకు బస్సు నడపాలని వినతిపత్రంలో కోరారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రచారంలో జానపద కళాకారులతో ప్రదర్శన

### సర్పంచ్ అభ్యర్థి నవాబ్ సుదర్శన్ గౌడ్

**పిట్లం డిసెంబర్ 11(జనం సాక్షి)**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారం కొత్త పుంతలు తొక్కుతుంది. ఓటర్లను ఆకట్టుకోవడానికి జానపద కళాకారులతో ప్రచారం నిర్వహించారు. పిట్లం గ్రామపంచాయతీ అభ్యర్థి నవాబ్ సుదర్శన్ గౌడ్ తన ప్రచారాన్ని జానపద కళాకారులతో డప్పు వాయిదాల, పోరు జాన పద గీతాలు, నృత్యాలు కళాకారుల బృందం ప్రచారాన్ని తీరు ప్రత్యేకంగా ఆకర్షణంగా నిలిచింది. ఈ ప్రదర్శనను ప్రజలు ఆసక్తిగా తలకించారు. తను సర్పంచ్ గెలవగానే గ్రామంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు గ్రామ అభివృద్ధికి పాటు పడతానన్నారు గతంలో మా అన్నగారు నవాబ్ మహిపాల్ గౌడ్ పిట్లం మండలానికి ఎంపీపీ గా సేవలందించారు అని అన్నారు. నా చిన్ననాటి నుంచి ప్రజాసేవలో తన కుటుంబం ఉందని గ్రామంలో ఆడపడు చులకు అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు సేవ చేసుకుంటానని గ్రామస్తులు అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# మొదటి విడతలో రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచ్ విజేతలు

సంఘం అర్పిత వీరారెడ్డి (కాంగ్రెస్), నమిలి గుండుపల్లి సర్పంచ్‌గా వేముల సతీష్ రెడ్డి, వట్టెంల సర్పంచ్‌గా రంగు వెంకటేష్ గౌడ్ (కాంగ్రెస్), చెక్కపల్లి సర్పంచ్‌గా అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్), మర్రిపల్లి సర్పంచ్‌గా ఇల్లందుల లాస్య ప్రణీత్ (బీఆర్ఎస్), నూకలమర్రి సర్పంచ్‌గా జుట్టు నరేష్ (బీఆర్ఎస్), అచ్చన్నపల్లి సర్పంచ్‌గా నమిల్ కొండ శంకర్ (కాంగ్రెస్), తుర్కసి నగర్ సర్పంచ్‌గా షేక్ షాదుల్లా (బీఆర్ఎస్), బాలరాజుపల్లి సర్పంచ్‌గా నేదురి ప్రేమలత నర్సయ్య (కాంగ్రెస్), ఫాజుల్ నగర్ సర్పంచ్‌గా గడ్డం శేఖర్ (స్వతంత్రుడు), హనుమాజీపేట సర్పంచ్‌గా జంకె మధు (బీజేపీ) విజయం సాధించారు.

రుద్రంగి మండలంలో 10 గ్రామాల్లో ఏడు ఏకగ్రీవం కాగా, రూపుల నాయక్ తండా సర్పంచ్‌గా భూక్య జవహర్ లాల్ నాయక్ (కాంగ్రెస్), సర్పంచ్ తండా సర్పంచ్‌గా మాలోతు రజిత (కాంగ్రెస్), వీరుని తండా సర్పంచ్‌గా గుగులోతు మంజుల (కాంగ్రెస్), అడ్డ బోర్ తండా సర్పంచ్‌గా గుగులోతు మంజుల (కాంగ్రెస్), గైదిగుట్ట తండా సర్పంచ్‌గా ఇస్లావత్ కిషన్ (కాంగ్రెస్), బడి తండా సర్పంచ్‌గా మాలోతు రాందాస్ (బీఆర్ఎస్), చింతామణి తండా సర్పంచ్‌గా గుగులోతు సింధుజ (కాంగ్రెస్) ఏకగ్రీవమయ్యారు. రుద్రంగి సర్పంచ్‌గా గండి నారాయణ (కాంగ్రెస్), మానాల సర్పంచ్‌గా బుర్ర శంకర్ గౌడ్ (బీఆర్ఎస్), దేగవత్ తండా సర్పంచ్‌గా దేగావత్ సరిత (బీఆర్ఎస్) గెలిచారు. చందుర్తి మండలంలో అనంతపల్లి సర్పంచ్‌గా చిలుక బాబు (స్వతంత్రుడు), ఎన్గల్ సర్పంచ్‌గా ఆసినిపర్తి శోభారాణి (బీఆర్ఎస్), ఆశిరెడ్డిపల్లి సర్పంచ్‌గా బొజ్జ మల్లేశం (కాంగ్రెస్), కొత్తపేట సర్పంచ్‌గా బుల్లి నరేష్ (బీజేపీ), బండపల్లి సర్పంచ్‌గా కటకం మల్లేశం (కాంగ్రెస్), కిష్టంపేట సర్పంచ్‌గా మొకెనపల్లి దేవరాజు (కాంగ్రెస్), జోగాపూర్ సర్పంచ్‌గా షహనాజ్ (బీఆర్ఎస్), కట్టలింగంపేట సర్పంచ్‌గా ఆవారి రమేష్ (కాంగ్రెస్), మల్యాల సర్పంచ్‌గా మందాల శారద (బీఆర్ఎస్), మర్రిగడ్డ సర్పంచ్‌గా దూది మనీషా (కాంగ్రెస్), మూడపల్లి సర్పంచ్‌గా చిలుక మల్లీశ్వరి (బీఆర్ఎస్), నర్సింగపూర్ సర్పంచ్‌గా మరాఠి మల్లిక్ (బీఆర్ఎస్), సనుగుల సర్పంచ్‌గా బోడిగే లావణ్య (కాంగ్రెస్), తిమ్మాపూర్ సర్పంచ్‌గా కాపిల్ల శంకర్ (బీఆర్ఎస్), రామారావుపల్లి సర్పంచ్‌గా పల్లి వాణి (బీజేపీ), చందుర్తి సర్పంచ్‌గా పులి సత్యం (కాంగ్రెస్), రామన్నపేట సర్పంచ్‌గా పోతారాజు భారతి (బీఆర్ఎస్), లింగంపేట సర్పంచ్‌గా కొక్కుల నరేష్ (బీఆర్ఎస్), దేవునితండా సర్పంచ్‌గా భూక్య మోహన్ (బీఆర్ఎస్) గెలుపొందారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు

**గ్రామాల అభివృద్ధి మీద కొత్త పాలకవర్గం దృష్టి పెట్టాలి..**

**సుడా తరపున అభివృద్ధి పనులు చేపడుతా..అభివృద్ధికి సహకరిస్తా..**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 11 (జనంసాక్షి) :** రెండేళ్ల రేవంత్ రెడ్డి సర్కారు పై గ్రామీణ ప్రజలు ప్రేమ కురిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్త పాలకవర్గం గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్త పాలకవర్గాల అభిప్రాయాల మేరకు సుడా తరపున అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు, గ్రీనరీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలోనే వివిధ గ్రామాల్లో పర్యటించి కొత్త పాలకవర్గం ఇచ్చే ప్రతిపాదనలు స్వీకరించి నిధులు కేటాయిస్తామని తెలిపారు. మంత్రుల సహకారంతో పాటు సుడా నిధులతో కొత్తపల్లి, కరీంనగర్ మండలాల్లోని గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## కథలాపూర్ మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు

**కథలాపూర్ డిసెంబర్ 11 (జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని గురువారం రోజు జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో పలు గ్రామాలలోని గెలుపు పొందిన సర్పంచులు.

కథలాపూర్- న్యావనంది శేఖర్
సిరికొండ-ముదం రవి
పెగ్గర్ల -కుంటాల లక్ష్మి
ఉటిపల్లి-పాల లక్ష్మి
భూషణరావుపేట -బద్ధం మహేందర్
చింతకుంట-నాగం భూమయ్య
దుంపేట -మల్యాల రమేష్
దూలూరు -రజియా బేగం
బొమ్మెన-చిందాం సుధాకర్
తక్కలపల్లి-రాజగంగారాం
గంబీరుపుర్-గుంటుక మనోహర్
తండ్రియాల-
అంబరిపేట- వేముల లక్ష్మి
తూర్తి -నాయిని గౌతమి
కలిగొట-రామోల్లా రమేష్
ఇప్పపెల్లి-తంబు నవీన్
పోతారం-ధర్మపురి స్వప్న
పోసానిపేట-ఆకుల రాజేందర్
రాజారామ్ తండా -ఏకగ్రీవంగా తిరుపతి నాయక్

## యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

**ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య**

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 11 (జనంసాక్షి) :** సంస్థలో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్లు యంత్రాలను పూర్తి స్థాయిలో సద్వి నియోగం చేసుకోవాలని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య గురువారం ఓసీపీ-3 బేస్ వర్క్‌షాప్‌లో రెండు కొత్త మోటార్ గ్రేడర్లను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసీపీ-3లో ఉత్పాదకతను పెంచేందుకు, ఆధునిక యంత్రాలను సమీకరించడం సంస్థ దృష్టిలో అత్యంత ప్రాధాన్యమన్నారు. నేటి రోజున అందుబాటులోకి వచ్చిన ఈ రెండు మోటార్ గ్రేడర్లు ప్రాజెక్టు ప్రగతిని వేగవంతం చేయడంతోపాటు రోడ్డు నిర్మాణం, సైట్ లెవెలింగ్, మైన్ ఆపరేషన్స్‌లో నాణ్యతను మరింత మెరుగుపరుస్తాయని, యంత్రాలు ఎంత శక్తివంతంగా ఉన్నా, వాటిని సురక్షితంగా వినియోగించడం ఉద్యోగుల బాధ్యత అన్నారు. ప్రతి ఆపరేటర్ భద్రతా నిబంధనలు, ఎస్ఓపీ. ప్రోటోకాల్స్‌ను కచ్చితంగా పాటించాలన్నారు. సరైన శిక్షణ, ప్రివెంటివ్ మెయింటెనెన్స్, బాధ్యతాయుతమైన ఆపరేషన్ ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించునని తెలిపారు. సింగరేణి ఎన్హాన్స్‌డ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అమలు చేయడంలో ఓసీపీ-3 ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఆధునిక యంత్రాలను సమర్థంగా వినియోగిస్తే ఉత్పాదకత, సిబ్బంది భద్రత రెండింటిలోనూ గణనీయమైన పురోగతి సాధించవచ్చు.నని తెలిపారు.నీ ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజాయ్ మజుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగూరు రవీందర్, ఎస్వోటుజీఎం రాముడు, ఏరియా సేఫ్టి అధికారి సంతోష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరీజన్, మేనేజర్ భరత్ కుమార్, ప్రాజెక్టర్ ఇంజినీర్ రాజాజీ, అధికారులు రాజశేఖర్, డి. శ్రీనివాస్, శివ కోటయ్య, జనార్ధన్, వెల్ఫేర్ ఆఫీసర్ అజీజ్, అక్రమ్, రాజకుమార్, పిట్ సెక్రటరీలు మహేందర్, కుమారస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

**○ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**

**పెద్దపల్లి,డిసెంబర్ 11(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా గురువారం ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి బ్యాలెట్ నమూనాలతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా..!

## మెజార్టీ స్థానాలు కైవసం



**మంథని, (జనంసాక్షి) :** సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా స్పష్టంగా కనిపించింది. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజార్టీ స్థానాలను గెలుసుకున్నారు. మంథని మండలంలో 35 గ్రామపంచాయతీలో గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 27 సర్పంచ్ స్థానాలను, టిఆర్ఎస్ ఏడు సర్పంచ్ స్థానాలను, ఒక సర్పంచ్ స్థానాన్ని స్వతంత్ర అభ్యర్థి గెలుచుకున్నారు. ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 11 సర్పంచ్ స్థానాలను టిఆర్ఎస్ నాలుగు స్థానాలను గెలుచుకున్నారు. రామగిరి మండలంలో 15 గ్రామ







పంచాయతీల గాను పది సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్







పార్టీ బలపరిచిన అభ్యర్థులు ముగ్గురు గెలుపొందారు. కమాన్ పూర్ మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీ లకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు





ఐదుగురు సర్పంచులు గెలుపొందగా, రెండు జిపిల్లో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు, ఒక జిపిలో స్వాతంత్ర అభ్యర్థి గెలుపొందారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతున్నది.